# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ),

కమిషనర్ కార్యాలయము,
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్,
తుళ్లూరు మండలం,
అమరావతి- 522237.

**ప్రచురణార్థము**
**తేదీ:** 11.05.2026

**రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంక్ మరియు ఆసియా అభివృద్ధి బ్యాంక్ ప్రతినిధుల పర్యటన: నిర్మాణ పురోగతిపై ఉన్నత స్థాయి సమీక్ష**

రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంక్ మరియు ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ADB) ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సోమవారం పర్యటించింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను ప్రతినిధులు స్వయంగా పరిశీలించారు. సీఆర్ఓ (CRO) మిషన్‌లో భాగంగా, ఏపీ సిఆర్డీఏ (APCRDA) మరియు అనుబంధ సంస్థలు చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ఈ బృందం సమీక్షించింది.

ఏపీ సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో ఏపీ సిఆర్డీఏ కమిషనర్ శ్రీ విజయ రామరాజు (I.A.S.), ఏడీసీఎల్ సీఎండీ శ్రీమతి లక్ష్మి పార్థసారథి, ఏజీఐసీఎల్ ఎండీ శ్రీ ఎస్వీఆర్ శ్రీనివాస్, ఏపీ సిఆర్డీఏ అదనపు కమిషనర్లు, శ్రీ ప్రవీణ్ చంద్ (I.A.S.), శ్రీ కార్తీక్ (I.A.S.) మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ప్రపంచ బ్యాంక్ బృందంలో వైస్ ప్రెసిడెంట్ & చీఫ్ రిస్క్ ఆఫీసర్ శ్రీ డెన్నిస్ మెక్‌లాఫ్లిన్, శ్రీ పాల్ ప్రోసీ, శ్రీ అభిషేక్ సింగ్, శ్రీ పాట్రిక్ ఫెట్యూ, శ్రీ క్రిస్టియన్ పీటర్, శ్రీ బాలకృష్ణ మీనన్, శ్రీ గెరాల్డ్ ఆలివర్, శ్రీ జోసెఫ్ ఈస్ అక్వోకోడ్జె మరియు శ్రీ వెంకటరావు బయానా ఉన్నారు.

సందర్శనలో భాగంగా, ప్రతినిధి బృందం రాజధాని పనుల పురోగతి, పర్యావరణ మరియు సామాజిక భద్రతా చర్యలు, కార్మిక సంక్షేమ సౌకర్యాలు మరియు స్మార్ట్ సిటీ కార్యక్రమాలను సమీక్షించింది. అనంతరం
ఏపీ సిఆర్డీఏ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ల్యాబ్‌ను సందర్శించి, ఇంటిగ్రేటెడ్ మానిటరింగ్ మరియు స్మార్ట్ గవర్నెన్స్ వ్యవస్థలను పరిశీలించింది.

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా దొండపాడు సమీపంలోని N16 జంక్షన్ వద్ద గ్రావిటీ కెనాల్, NGO టవర్స్ ఫస్ట్ ఎయిడ్ రూమ్, కార్మిక వసతి శిబిరాలు, E6 ట్రంక్ రోడ్డు మరియు ఎస్ఆర్ఎం (SRM) యూనివర్సిటీని సందర్శించారు.
పీజీఎంసీ (PgMC) పర్యావరణ మరియు సామాజిక బృందాలతో సమావేశమై, సుస్థిర పట్టణాభివృద్ధి పద్ధతులు మరియు కార్మికుల సంక్షేమ చర్యల గురించి చర్చించారు. అమరావతిలో నిరుద్యోగ యువతి యువకులకు చేకూర్చే ఉపాధి అవకాశాల గురించి సోషల్ డెవలప్మెంట్ అధికారులతో చర్చించారు . తదనంతరం ఎం ఏ &యూ డి ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్ కుమార్ IAS గారితో అమరావతి అభివృద్ధి పనులపై చర్చించటం జరిగింది .

పర్యటనలో రెండో రోజైన మంగళవారం, అమరావతి అభివృద్ధి పనుల రెండో దశ నిధులు మరియు మౌలిక సదుపాయాల ఆర్థిక అవసరాలపై బ్యాంకు ప్రతినిధులతో చర్చలు జరగనున్నాయి.

ఈ కార్యక్రమంలో ఇంజినీర్-ఇన్-చీఫ్, సీఈలు, జీడీలు మరియు ఇతర ఏపీ సిఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డీఏ.**

**Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)**
Commissioner's Office, 5th Floor,
Rayapudi Post, Thullur Mandal,
Amaravati – 522237.

**Press Release**
**Date:** 11.05.2026

**Delegation from the World Bank and the Asian Development Bank Visits Amaravati Capital City Projects.**

A high-level delegation from the World Bank and Asian Development Bank visited the Amaravati Capital City Projects as part of the CRO mission to review the ongoing infrastructure and development activities implemented by the Andhra Pradesh Capital Region Development Authority (APCRDA) and associated agencies.

The delegation held an interaction meeting at the APCRDA Project Office with senior officials, including Sri Vijay Rama Raju, I.A.S., Commissioner, APCRDA, Sri Lakshmi Parthasarathy, CMD, ADCL,Sri Praveenchand, I.A.S., Additional Commissioner (FAC), APCRDA, and Sri Karthik, I.A.S., Additional Commissioner. Senior officials, including Engineer-in-Chief, CE–ADCL, HoD–IPD, ADCL, CE–AGICL, GD–SD and GD–USI, also participated in the meeting.

The World Bank delegation comprised Sri Dennis McLaughlin, Vice President & Chief Risk Officer (CRO), Sri Paul Procee, ACD India, Sri Abhishek Singh, Sri Patrick Fetue, Sri Christian Peter, Sri Balakrishna Menon, Sri Gerald Ollivier, Sri Joseph Ese Akpokodje and Sri Venkata Rao Bayana.

During the visit, the delegation reviewed the progress of infrastructure works, environmental and social safeguard measures, labour welfare facilities and smart city initiatives being undertaken in the Amaravati Capital City projects. The team also visited the APCRDA Command and Control Centre Lab to review the integrated monitoring and smart governance systems.

As part of the scheduled field programme, joint site visits were carried out by the World Bank and ADB teams to the Gravity Canal location at N16 Junction near Dondapadu, the NGO Towers First Aid Room, labour camp sites, E6 Trunk Road and SRM University AP for review of the Quantum Computing System and associated technological initiatives.

Meetings were also held with the ESMU staff, PgMC Environmental & Social Team, and officials from APCRDA, ADCL and PMC E&S teams regarding ongoing project implementation, environmental and social monitoring mechanisms, worker welfare and sustainable urban development practices being implemented in Amaravati Capital City.

Discussions were held with Social Development officials regarding employment opportunities for unemployed youth in Amaravati. Subsequently, discussions were held with Mr. Suresh Kumar, IAS (Principal Secretary, MA & UD), regarding development works in Amaravati.

As part of the second day programme, discussions are scheduled with banking institutions regarding Phase-2 funding and infrastructure financing requirements for Amaravati development works.

Sri Vijay Rama Raju, I.A.S., Commissioner, APCRDA, Sri Praveenchand, I.A.S., Additional Commissioner (FAC), APCRDA, Sri Bhargav Teja, I.A.S., Additional Commissioner, APCRDA, Sri Karthik, I.A.S., Additional Commissioner, CE - ADCL, HoD - IPD, ADCL, CE - AGICL, GD-SD, GD-USI, ESMU Team and other officials were present during the visit.

Commissioner’s Office,
APCRDA

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# వరద నియంత్రణ ప్రణాళిక

## అమరావతిలో పర్యటిస్తున్న ప్రపంచ బ్యాంకు బృందానికి వివరణ

**ప్రజాశక్తి- తుళ్లూరు (గుంటూరు జిల్లా)**

వందేళ్ల బృహత్తర ప్రణాళిక రూపకల్పనతో రాజధాని అమరావతిలో వరద నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. ప్రపంచ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్, చీఫ్ రెస్క్యూ ఆఫీసర్ డెన్నిస్ మెక్‌లాగిల్న్ తో సహా తొమ్మిది మంది ప్రతినిధులు సోమవారం అమరావతిలో పర్యటించారు. ముందుగా రాయపూడిలోని సి.ఆర్.డి.ఎ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం తర్వాత ఇ-3 - ఎన్ -16 జంక్షన్ వద్ద గ్రావిటీ కెనాల్ అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మీ పార్థసారథి మాట్లాడుతూ వంద సంవత్సరాల ముందుచూపుతో వాగులు, రిజర్వాయర్లను అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వం చేపడుతున్న ఫ్లడ్ మిటిగేషన్‌లో భాగంగా ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అమరావతిలో 35 ఆర్టీరియల్, సబ్ ఆర్టీరియల్ రోడ్లతో గొప్ప రవాణా వ్యవస్థ టూరిజానికి ఊతమిస్తుందన్నారు. 7.8 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న గ్రావిటీ కెనాల్‌లో బోటింగ్, ఐదు వేల స్క్వేర్ మీటర్లతో ప్లాట్లు చేసి ఇంటర్నేషనల్



అమరావతిలో పర్యటిస్తున్న ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

థీమ్స్‌గా అభివృద్ధి చేసేందుకు పేరొందిన ఆర్కిటెక్ట్‌ను నియమించామని తెలిపారు. కొండవీటి వాగు 24.4 కిలోమీటర్లు, పాలవాగు 17.24 కిలోమీటర్ల మేర పరీవాహక ప్రాంతాన్ని సుందరమైన అవెన్యూ ప్లాంటేషన్‌తో అభివృద్ధి చేస్తున్నామన్నారు. పెనుమాక రిజర్వాయర్ 0.1 టిఎంసి, శాఖమూరు 50 ఎకరాలలో 0.03 టిఎంసి, నీరుకొండ రిజర్వాయర్ 0.4 టిఎంసిల సామర్థ్యంతో వరద నియంత్రణకు అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈ సమాహారంతో అతి పెద్ద పర్యాటక కేంద్రంగా అమరావతి నగరం రూపుదిద్దుకోనుందని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. అనంతరం ఇఎస్ఎంయు ప్రతినిధులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో సిఆర్ డి ఎ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్, ప్రపంచ బ్యాంకు నుంచి ఇండియా యాక్టింగ్ కంట్రీ డైరెక్టర్ పాల్ ప్రోసీ, ప్రిన్సిపల్ సోషల్ డెవలప్‌మెంట్ నిపుణులు అభిషేక్ సింగ్, సిఆర్‌జి ప్రత్యేక సహాయకులు పాట్రిక్ ఫెట్యూ, సౌత్ ఏషియా ఎన్విరాన్‌మెంట్, సోషల్ రిస్క్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీస్ మేనేజర్ క్రిస్టియన్ పీటర్, అర్బన్ స్పెషలిస్ట్ లీడ్ బాలకృష్ణ పాల్గొన్నారు.

Date: 2026-05-12, Edition:Vijayawada, Pg.No: 1
Source: https://epaper.prajasakti.com